సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- జూన్ 30లోగా పూర్తి చేయాలి
- ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో ఎమ్మెల్యే కడియం సమీక్ష

హనుమకొండ, మార్చి 9 : పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం పరిధిలోని గిరిజన సంక్షేమశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గానికి మంజూరైన అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు సౌకర్యం లేని తండాలు, జీపీలకు రూ.40కోట్ల విలువైన 33రోడ్లు మంజూరు చేసిందన్నారు. నూతన జీపీ భవనాలకు రూ.20 లక్షలు, నియోజకవర్గ కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ పనులను జూన్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిధులు సరిపోకపోతే ఎస్టిమేట్ చేసి అదనపు నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. బంజారా భవన్ కోసం స్టేషన్‌ఘన్‌పూర్‌లో రెవెన్యూ అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఘన్‌పూర్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు.

కల్యాణం అనంతరం మొక్కులు చెల్లిస్తున్న నాయకులు

ఘనంగా వేంకటేశ్వరుడి కల్యాణం

మచ్చుపహాడ్‌లో రెండు రోజుల పాటు జాతర

నర్మెట, మార్చి 9: మండలంలోని మచ్చుపహాడ్ నాయిని గుట్టపై వెలసిన వేంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. పచ్చని ప్రకృతి అందాల నడుమ అలివేలు మంగ సహిత లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని వేదపండితులు ప్రయాగ నాగభూషణశర్మ నేతృత్వంలో పూర్తిచేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదానం చేశారు. ఆదివారం గుట్ట కింద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు, చందనం నిర్వహించి ఊరంతా వనభోజనాలకు వెళ్తారని మాజీ సర్పంచ్ రామిని శివరాజ్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, బీఆర్ఎస్ నాయకులు బైరగోని రాజు, కొంపెల్లి రాజు, గుండేటి రాజశేఖర్, నాగపురి రాజు, అంబేద్కర్, రమేశ్, నగేశ్, డీసీసీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, భూక్యా జయరాంనాయక్, కాంగ్రెస్ ఓబీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి పరీదుల యాదయ్య, ప్రజ్ఞపురం శ్రీధర్, బుర్ర రాజు, బుర్ర నరేశ్ పాల్గొన్నారు.

సిద్ధేశ్వరుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సిద్ధులగుట్టలో అగ్నిగుండాలు దాటుతున్న ప్రధాన పూజారి ఓం నమఃశివాయ, అర్చకులు

భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాల ప్రవేశం

- భక్తజనంతో కిటకిటలాడిన కొడవటూరు
- వైభవంగా ముగిసిన సిద్ధేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

తరిగొప్పుల : కల్యాణ వేడుకల్లో భక్తులతో ఒగ్గు పూజారులు

బచ్చన్నపేట, మార్చి 9 : 'హరహర మహాదేవ.. శంభోశంకరా.. శివోహం..' అంటూ భక్తులు పెద్ద ఎత్తున శివయ్యను కొలిచారు. మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి ఘట్టం శనివారం గెల్పు ఆశీర్వాదంతో ముగిశాయి. శుక్రవారం అర్ధరాత్రి నిర్వహించిన లింగోద్భవ పూజకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. తెల్లవారుజామున 5గంటలకు ఆలయ ఈవో చిందం వంశీ, ఆలయ కమిటీ చైర్మన్ గాలి కృష్ణ ఆధ్వర్యంలో అగ్నిగుండాల ప్రవేశం జరిగింది. ప్రధాన పూజారి ఓంనమఃశివాయ ముందు నడువగా, అర్చకులు మహాశివుడు, సదాశివుడు వెంట ఉన్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు అగ్నిగుండాలు దాటి దైవభక్తిని చాటుకున్నారు. ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు అగ్నిగుండాల అనంతరం స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన పూజారి ఆధ్వర్యంలో అర్చకులు, ఆలయ పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు గెల్పు ఆశీర్వాదంలో పాల్గొన్నారు.

విజయవంతంగా ఉత్సవాలు..

శైవ క్షేత్రాల్లో ఒకటైన కొడవటూరు సిద్ధులగుట్టలో నాలుగు రోజులు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. జనగామ డీసీపీ సీతారాం ఆదేశాల మేరకు ఏసీపీ దామోదర్‌రెడ్డి పర్యవేక్షణలో నర్మెట సీఐ సాయిరమణ, ఎస్సైలు సతీశ్‌తోపాటు తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. శివకల్యాణం వేదికను సొంత ఖర్చులతో తీర్చిదిద్దడంతో భద్రయ్య చేస్తున్న కృషికి ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నీల శైలజారమేశ్, పాలకమండలి డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్‌రెడ్డి, బైరగోని కనకయ్యగౌడ్, గుంటిపల్లి హరినాథ్, భూపాల్‌రెడ్డి, భాస్కర్, సిద్ధిరాములు, నీల మధు, శ్రీనివాస్, ఈర్ల బుచ్చిరాములు, వల్లాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గంగం సతీశ్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు నూకల బాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, గంగం బుచ్చిరెడ్డి, మల్లం శ్రీను, పీ చిరంజీవి, క్రాంతి, రమేశ్, కరుణాకర్, నీల శ్రీనివాస్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

లింగోద్భవ పూజలో ఎమ్మెల్యే 'పల్లా'

కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం జరిగింది. రాత్రి 12గంటలకు గర్భాలయంలో నిర్వహించిన లింగోద్భవ పూజలో ఆయన స్వామివారిని అభిషేకించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే సిద్ధేశ్వరుడి ఆలయంలో ఏటా ఉత్సవాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, నాయకులు కోనేటి స్వామి, ముశిని రాజుగౌడ్, కరుణాకర్, శ్రీ నివాస్, గాలి తిరుపతి, వెంకట్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా పంగిడి మల్లన్న కల్యాణం

తరిగొప్పుల : మండలంలోని అబ్దుల్‌నాగారం శివారు పంగిడి మల్లన్న ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు పూజారులు స్వామివారితోపాటు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్జుల రమాసంపత్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, భూస యాదయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు బుట్టి శ్రీశైలం, కాసాని గాలయ్య, కుంభం రమేశ్, కనకయ్య, మేకల రాజు, వెంకటయ్య స్థానికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయంలో పెద్దపట్నం

జఫర్‌గఢ్, మార్చి 9 : మండలంలోని తిమ్మంపేట మల్లికార్జునస్వామి వారి ఆలయంలో ఒగ్గు పూజారులు శనివారం పెద్ద పట్నం వేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారి కల్యాణాన్ని ప్రధాన అర్చకులు ఉగ్రదండి పుణ్యమూర్తిశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒగ్గు పూజారులు పసుపు, కుంకుమలతో పెద్ద పట్నం వేయగా, భక్తుల జయజయ ద్వానాల మధ్య స్వామి వారు ఆసీనులయ్యారు. అనంతరం భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు.

తిమ్మంపేట ఆలయంలో వేసిన పెద్ద పట్నం

ఈఎంటీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా/ స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 9 : హైదరాబాద్ కేంద్రంగా 108 అంబులెన్స్‌లో అత్యవసర సేవలందించడానికి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 11న ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రధాన వైద్యశాల 108 కార్యాలయంలో తమ విద్యార్హత సర్టిఫికెట్లతో పాటు దరఖాస్తు సమర్పించాలని సూచించారు. డిగ్రీలో డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ (బైపీసీ), ఏఎన్ఎం, జీఎన్ఎం, ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ ల్యాబ్ టెక్నీషియన్ పూర్తి చేసిన వారు అర్హులవుతారని తెలిపారు. వివరాలకు 8008935522లో సంప్రదించాలని ఆయన సూచించారు.


సోమేశ్వర్, శ్రావ్య దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

శివాలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

జఫర్‌గఢ్, మార్చి 9 : మండల కేంద్రంలోని శివాలయం అభివృద్ధికి దాంశెట్టి సోమేశ్వర్, శ్రావ్య దంపతులు శనివారం రూ.లక్ష విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సోమేశ్వర్, శ్రావ్య దంపతులు మాట్లాడుతూ పురాతన శివాలయంలో కనీస సౌకర్యాలు లేనందున భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భక్తుల కోర్కెలు తీర్చే మహా శివుడి ఆలయ అభివృద్ధికి నానమ్మ, తాతయ్య దాంశెట్టి కిష్టయ్య, వజ్రమ్మ, అమ్మమ్మ, తాతయ్య చిటిమిళ్ల సోమయ్య, రంగమ్మ జ్ఞాపకార్థం రూ. లక్ష విరాళంగా అందించినట్లు తెలిపారు. అనంతరం సోమేశ్వర్, శ్రావ్య దంపతులను ఆలయ కమిటీ బాధ్యులు, గ్రామస్తులు సన్మానించారు.

ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూ కట్టిన విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలో 'మాక్ పోలింగ్'

ఓటు హక్కు వినియోగించుకుంటున్న విద్యార్థి

దేవరుప్పుల, మార్చి 9 : మండలంలోని కామారెడ్డిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌జీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించామన్నారు. ఎన్నికల సరళి, ఓటు వేసే పద్ధతిని వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజనీదేవి, రమాదేవి, నిహారిక పాల్గొన్నారు.

బుగులు వెంకన్న కల్యాణంలో అర్చకులు

వైభవంగా వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, మార్చి 9 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి వార కల్యాణం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కనులపండువగా కొనసాగించారు. హైదరాబాద్‌కు చెందిన పగడోజు లిఖిత్‌సాయి-మౌనిక, సుధాకర్‌చారి-సంధ్య దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి శాశ్వత దాత, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, దేవస్థాన మాజీ డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మీ-మోహన్‌చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, రాజశేఖర్, మహేశ్, మల్లికార్జున్, లక్ష్మి పాల్గొన్నారు.

రైలు నుంచి పడి ఒకరికి తీవ్ర గాయాలు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 9 : ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సాంబారి శ్రీనివాస్ శనివారం శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లో వెళ్తూ ప్రమాదశాత్తు స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్లో జారిపడ్డాడు. దీంతో రెండు కాళ్లు తెగిపడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108సిబ్బంది శ్రీనివాస్, హరికృష్ణ ప్రథమ చికిత్స అందించి వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

చిల్పూరు, మార్చి 9 : మండలంలోని లింగంపల్లికి చెందిన మోతె వెంకటస్వామి (72) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్ వెంకటస్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రచ్చ రవీందర్, నాయకులు కొయ్యడ సత్తయ్య, మేక రమేశ్, జంగిండి ప్రభాకర్, మేక ఉప్పలయ్య, మోతె వెంకట్రాంరెడ్డి, బొట్టు వెంకటయ్య, మోతె గట్టయ్య, చిలుక రాజేందర్ ఉన్నారు.

పాలకుర్తి గుట్టపైకి వెళ్లే రోడ్డుపై మురుగు నీరు

అపరిశుభ్రతతో భక్తుల పాట్లు

పాలకుర్తి, మార్చి 9 : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు క్షీరగిరి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి. రోడ్డు పక్కన తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నల్లాల వద్ద భక్తులు స్నానాలు చేస్తుండడంతో గుట్టపైకి వెళ్లే రోడ్డుపైకి మురుగు నీరు ప్రవహిస్తున్నది. సోమేశ్వరుడిని దర్శించుకునేందుకు నిష్టతో వచ్చే భక్తులు గుట్టపైకి వెళ్లే మార్గం మురుగు నీటితో అపరిశుభ్రంగా మారడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. క్షీరగిరి చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు రాత్రి వేళలో వెలగక ఇబ్బందులుపడ్డారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఆదేశాలు జారీ చేసినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని స్థానికులు ఆరోపించారు.

గుట్టపైకి వెళ్లే రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

శ్రీ లక్ష్మి గణపతి రియల్ ఎస్టేట్స్
★రామన్నపేటలో 204 G+2, 95 Lakhs, 204 కమర్షియల్ 1.65 Co., 181 ఓపెన్ ప్లాట్ 60 Lakhs, 25 గజాల కమర్షియల్ 16 Lakhs, ఓపెన్ 4 ప్లాట్స్, 20 గజాలు, 153 గజాలు, 1.50 Co.,. Cell: 9912244025, 9292104080.
NTW-323176

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City
బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

HOUSE FOR SALE

★కాజీపేట, సిద్ధార్థ నగర్, స్ట్రీట్ నెం.5లో గల H.No. 1-1-909, (181 Sq. Yards. ఇల్లుతో కలిపి) అమ్మబడును. సెల్: 8106019882, 8096677123.
NTW-323177

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్
★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ, మాకు డెవలప్‌మెంట్ ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి. సంప్ర: 9394326111, 7981174745.
NTW-00

కోర్టు కేసులు
★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777.
NT-311861

CHANGE OF NAME
★I, MAHEMOODA BEGUM, W/o. SYED MUSTAFA HUSSAIN (New Name), previously called MAHAMOODA BEGUM (Old Name), R/o. H.No. 2-7-915/1/A/1, Alipura, Subedari, HNK City & Dist., T.S., India, and solemnly declare.
NTW-00

CHANGE OF NAME
★I, KANDUKURI SANDHYA (New Name), previously called KORUTLA SANDHYA (Old Name) W/o. KANDUKURI YUGENDRA CHARY, R/o. H.No. 5-8-203 to 207, Flat No. 304, Ramaiah Residency, Kishanpura, Near CDU, HNK Dist., and solemnly declare.
NTW-00

WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నేడు పలు గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం

దేవరుప్పుల, మార్చి 9: సింగరాజుపల్లి, దేవరుప్పుల, కోలుకొండ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులతో ఆదివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయా సబ్ స్టేషన్‌ల పరిధిలోని ఏఈలు సుధాకర్, రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు. దేవరుప్పుల, మన్‌పహాడ్, గొల్లపల్లి, కామారెడ్డిగూడెం, సింగరాజుపల్లి, పెదమడూరు, ధరావత్ తండా, బంజర, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లి , చౌడూరు తదితర గ్రామాల్లో విద్యుత్ నిలిపివేస్తారని తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్‌వైర్ చోరీ

బచ్చన్నపేట, మార్చి 9 : మండలంలోని ఆలింపూర్ పరిధిలో రెండు, బచ్చన్నపేట శివారులో ఒక ట్రాన్స్‌ఫార్మర్‌లో దుండగులు కాపర్‌వైర్ చోరీ చేశారు. స్థానికులు తెలిపిన ప్రకారం.. ఆలింపూర్‌లో ఎలికట్టె కృష్ణ, రాజు, రవి, బచ్చన్నపేట పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్ కింద ఎలికట్టె నర్సింహులు, పాతూరి ఎల్లారెడ్డికి చెందిన 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. వీటిని శుక్రవారం రాత్రి దుండగులు ధ్వంసం చేసి అందులోని కాపర్‌వైర్‌ను చోరీ చేశారు. దీంతో వ్యవసాయ మోటర్లు నడువక పంటలకు నీరందించడం కష్టంగా మారిందని పలువురు రైతులు వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దుండగులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

'ఎండిన పంటలకు పరిహారం చెల్లించాలి'

బచ్చన్నపేట, మార్చి 9 : మండలంలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా నాయకుడు చుంచు విజేందర్ డిమాండ్ చేశారు. శనివారం చిన్నరామన్‌చర్ల, తమ్మడపల్లి, పోచన్నపేట గ్రామాల్లో ఎండిన పంటలను సీపీఎం ప్రతినిధులు పరిశీలించారు. విజేందర్ మాట్లాడుతూ మండలంలో వేలాది ఎకరాల్లో మక్కజొన్నతోపాటు పలు పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. బోరుబావుల్లో నీటిమట్టం తగ్గి పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. సమావేశంలో మినలాపురం ఎల్లయ్య, రామగళ్ల అశోక్, సుధాకర్, రాజు, బాలనర్సయ్య, నాగరాజు, కనకయ్య, నర్సయ్య, స్వామి పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

తహసీల్దార్, డీటీని సత్కరిస్తున్న ఆర్ఐ శ్రీనివాస్

చిల్పూరు, మార్చి 9 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ సరస్వతి, డీటీ విమలావెంకటరణను శనివారం ఉద్యోగులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఐ కల్వల శ్రీనివాస్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా కార్యాలయానికి సెలవు కావడంతో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఆయన కోరారు. శ్రీధర్, శ్రీకాంత్, పద్మ, మహేశ్వరి, రజిత పాల్గొన్నారు.

60 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

దేవరుప్పుల, మార్చి 9: మండలంలోని ధరావత్ తండాలో మేర రాజేశ్ ఇంట్లో అక్రమంగా నిలువ చేసిన 60బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై చెన్నకేశవులు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిలువ చేసిన రాజేశ్‌పై నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

మహేశ్‌కు సెల్‌ఫోన్ అప్పగిస్తున్న సీఐ రఘుపతిరెడ్డి

జనగామ చౌరస్తా, మార్చి 9 : మండలంలోని చంపక్ హిల్స్ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్ద గత డిసెంబర్‌లో పోగొట్టుకున్న స్మార్ట్ ఫోన్‌ను బాధితుడు కామిండ్ల మహేశ్‌కు శనివారం అర్బన్ సీఐ రఘుపతిరెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా మహేశ్ అర్బన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

రథం ముందు కోలాట బృందం ప్రదర్శన

పాలకుర్తిలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

శోభాయమానంగా రథోత్సవం

- కనుల పండువగా ఎడ్లబండ్ల ప్రదర్శన
- పులకించిన సోమేశ్వరుడి క్షీరగిరి క్షేత్రం

సోమేశ్వరుడి రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

పాలకుర్తి, మార్చి 9 : మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి క్షీరగిరి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో రెండోరోజు శనివారం రాత్రి శివపార్వతులు, లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలతో రథాన్ని ఊరేగించారు. తొలుత దేవతామూర్తులకు పూజలు చేసి శివపార్వతుల లక్ష్మీనరసింహాస్వామి దంపతులకు పట్టువస్త్రాలు, బంగారు, వెండి, ముత్యాల ఆభరణాలలో దివ్యమనోహరంగా కనువిందు చేశారు. రథాన్ని దేవస్థాన ఈవో భాగం లక్ష్మీప్రసన్నకుమారి, సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై సాయిప్రసన్నకుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. స్వామివారి రథం ఆలయ ప్రాంగణం నుంచి గుడివాడ చౌరస్తా, గ్రామ పంచాయతీ కార్యాలయం, శివాలయం, ఆంజనేయస్వామి ఆలయం నుంచి రాజీవ్‌చౌరస్తా, పుర వీధుల నుంచి శోభాయమానంగా సాగింది. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మంగళహారతులతో పూజించారు. రథం ముందు కోలాట బృందం ప్రదర్శించిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. రథాన్ని శాలి వాహనులు తీసుకెళ్తుండగా భక్తుల కోటాలం, భజనలతో ముందుకు కొనసాగింది.

అలరించిన ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ప్రదక్షిణలు

క్షీరగిరి క్షేత్రం వద్ద ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ప్రదక్షిణలు ఆకట్టుకున్నాయి. శివపార్వతుల కల్యాణం మరుసటి రోజు భక్తుల